# డాక్టర్స్ డైలమా



కాకాని కమల

డాక్టర్ శివరామ్ భారంగా తలపట్టుకుని తన ఛాంబర్‌లో కూర్చున్నాడు. అతని మనసంతా అశాంతి ఉంది. మనసంతా వేనవేల సూదులతో పొడుస్తున్నట్లు ఏదో వేదన.

"ఎందుకిలా జరుగుతుంది?"

ఈ ప్రశ్న ఇప్పటికి వెయ్యోసారి తనని తాను ప్రశ్నించుకున్నాడు. రాత్రి సమయం కావడంతో నర్సింగ్ హోమ్ ప్రశాంతంగా ఉంది. ఉండి ఉండి ఏవో శబ్దాలు, చిన్నగా మాటలు తప్ప సందడి లేదు. శివరామ్ సిగరెట్ వెలిగించి పొగ వదులుతూ కిటికీ దగ్గరకి వచ్చి నిల్చున్నాడు.

చల్లగాలి వీస్తున్నా అతని మనసంతా భగ్గు భగ్గు మంటూంది. అశాంతితో మనసు నలిబిలి అవుతూంది. వైద్యశాస్త్రం అంత తన గుప్పిటలో ఉందనే అనుకున్నాడు. కాని ఏమి చేతకాని నిస్సహాయుడిలా ఇలా మిగిలిపోవాల్సిందేనా తను?

మునివేళ్ళతో కణతలు నొక్కుకున్నాడు.

ప్రక్కగదిలో అతని భార్య అనిత అపస్మారకంగా ఉంది. సరిగ్గా పది నిమిషాల క్రితం ఆమె ప్రసవించింది. ఆడపిల్ల పుట్టింది. అది ఆడపిల్లా? కాదా? రాక్షసి గణాన పుట్టిన పిశాచి పిల్ల. అసహనంగా తల విదిల్చుకున్నాడు శివరామ్.

తొమ్మిది నెలలు నిండాక పదిహేను రోజులకి పుట్టింది. సిజేరియన్ కూడాకాదు.సవ్యంగా నొప్పులు వచ్చాయి. ఆడ శిశువు జన్మించింది.

కాని కనుముక్కు తీరు సరిగా లేదు. ఎవరో చెక్కేసినట్లు ముఖం, చచ్చుబడ్డ చేతులు, వేళ్ళు సరిగా లేవు. ఒక చేతికి మూడు ఉన్నాయి. ఇంకో చేతికి ఆరున్నాయి. కాళ్ళు బాగానే ఉన్నాయ్. కాని పొట్ట... నొక్కేసిన... బొమ్మ పొట్టలా... ఎంత వికృతంగా ఉందో...

ఒక పిశాచి పిల్లలా ఉంది గాని మనిషి పిల్లలా లేదు.

ఇంత జరిగినా చిత్రం.. బిడ్డ పూర్తి ఆరోగ్యంగా ఉంది. కొంచెం ఉమ్మనీరు తాగినట్లు అనుమానం అనిపించింది. ఊపిరి పీల్చటం ఇబ్బంది పడుతున్నట్లుగా తోచి శిశువుకి ఆక్సిజన్ అందేలా చేశాడు. పన్నెండు గంటల తరువాత బిడ్డని తెచ్చి తల్లి పక్కన పడుకోపెడతారు.

పురుడు కొంచెం కష్టం అయి అనితకి అపస్మారకం అయ్యింది. ఆమెకి ఓ గంటలో తెలివి రావచ్చు. ఆ నర్సింగ్ హోమ్ శివరామ్ సొంత నర్సింగ్‌హోమ్. వైద్యానికేం లోపంలేదు. డబ్బుకి అసలే లేదు.

కాని...

కాని... ఇలా ఎందుకు జరుగుతుంది.

ఆ అవరకం పిల్లని ఇంకోసారి చూడాలంటేనే భయంగా ఉంది. మగవాడు, డాక్టరు అయిన తనే తట్టుకోలేకపోతున్నాడు. అనిత తట్టుకోగలదా?

ఇప్పుడేం చెయ్యాలి?

సిగరెట్ పారేసి డా॥ శివరామ్ కుర్చీలో కూర్చొని రెండు చేతుల మధ్య తల ఇరికించుకొని దీర్ఘ ఆలోచనలో పడ్డాడు.

తలఎత్తితే ఎదురుగా ఉన్న అద్దంలో అతని రూపం కనిపిస్తుంది.

కాని ఆ రూపం అతనికెందుకో వెగటుగా ఉంది ఇప్పుడు. డా॥ శివరామ్ అంటే అందగాడు. ఐశ్వర్యవంతుడు అని అర్థం. చెయ్యెత్తు మనిషి. ఎత్తుకి తగిన లావుతో ఎర్రగా మెరిసిపోతూ ఉంటాడు.

మగవాళ్ళు ఆడపిల్లలకి ప్రేమలేఖలు రాస్తారంటారు.

కాని శివరామ్‌కి ఆడపిల్లల దగ్గర్నుంచి ఎన్ని ప్రేమలేఖలు వచ్చేవో...!?

కాలేజీలో అందరూ ఆఖరికి లెక్చరర్స్ దగ్గర్నుంచి అందరూ "హలో హ్యాండ్‌సమ్" అని పిలిచేవారు శివరామ్‌ని.

ఆరోజుల్లో శివరామ్ ఎన్నెన్ని ప్రేమకథలో నడిపాడు. ఎందరెందరో గరల్ ఫ్రెండ్స్, ఒకరకంగా చెప్పాలంటే సెక్స్ విషయంలో విచ్చలవిడిగానే ఉండేవాడేమో! ఆడపిల్లలు కోరి కౌగిట్లోకి వస్తే కాదనే మగవాడు ఎవరుంటారు. కొందరు తన్ని పెళ్లిదాకా లాక్కెళ్ళాలని విశ్వప్రయత్నం చేసి భంగపడ్డారు. ఒకరిద్దరమ్మాయిలు గర్భస్రావాలు చేయించుకొని అతన్ని శపించారు. వాటన్నింటిన తృణప్రాయంగా వదిలేశాడు. ఆ రోజుల్లో అతనికి ఆడపిల్లంటే అంత ఆటబొమ్మ. రోజుకో అమ్మాయితో షికారు, కాలక్షేపం. మళ్ళీ చదువులోనూ చురుగ్గానే ఉండేవాడు. అతని స్నేహితలంతా అతన్ని చూసి ఈర్ష్యపడేవారు. "నీకేంరా బాబు. పెట్టిపుట్టావ్. శృంగార సామ్రాజ్యానికి రసరాజువి నీ అందం చూసి ఆడపిల్లలే పాదాక్రాంతులవుతున్నారు" అనేవారు.

ఆ రోజుల్లో, అదంతా ఎంతో గర్వంగా ఉండేది శివరామ్‌కి.

అందమైన ఆడపిల్లలతో స్నేహాలు అతనికి అహంకారాన్నే నేర్పాయి. అద్దం ముందూ నిల్చునప్పుడల్లా అందగా ఒళ్ళు విరుచుకునేవాడు.

"అందం ఆడదానిసొత్తు అంటారు. కాని మన శివరామ్‌ని చూస్తే అందం అంటే నిస్సందేహంగా మగవాడిదే అనాలి కదూ? మృగరాజులా ఎంత ధీమాగా ఉంటాడు మనవాడు" అని ఫ్రెండ్సు శివరామ్‌ను బాహాటంగా పొగిడేవారు.

కేవలం అది పొగడ్త కాదు. నూరుపాళ్ళు నిజం.

శివరామ్ ఎం.బి.బి.ఎస్. పూర్తి చేసి, ఎండి చేశాడు. ఆతరువాత రెండేళ్ళు గవర్నమెంటు ఉద్యోగం చేశాడు. చాలా పల్లెటూర్లకు వెళ్ళాడు. విసుగొచ్చింది. స్థితిమంతుడైన తండ్రికి ఒక్కగానొక్క కొడుకు.

స్నేహితుల ప్రోత్సాహంతో నగరం నడిబొడ్డున

పెద్ద ప్రైవేట్‌నర్సింగ్‌హోమ్ పాలిక్లినిక్ కట్టించాడు. డాక్టర్ను పానల్ ఏర్పాటు చేసి అన్ని రకాల వైద్యం ఇరవై నాలుగుగంటలు అందుబాటులో ఉండేలా చేశాడు. విదేశాల నుంచి అత్యంత ఆధునికమైన వైద్య పరికరాలు తెప్పించాడు.

మూడువందల పడకలతో ఏర్పాటయిన నర్సింగ్‌హోం అనతికాలంలోనే నగరంలో ఒక ప్రముఖ ప్రైవేటు నర్సింగ్‌హోమ్‌గా పేరునార్జించుకుంది. పెద్దంటే డబ్బు. శివరామ్ ప్రేమపెళ్లి చేసుకుంటాడని అందరూ అనుకున్నారు. కాని శివరామ్ బ్రతకనేర్చినవాడు.

తండ్రి చూసిన మెచ్చిన అనితని లక్షణంగా లక్షలతోచేసుకున్నాడు. అనిత శివరామ్ పక్కన నూటికి నూరుపాళ్ళు తగకపోయినా తీసికట్టుగా అసలే ఉండదు. డిగ్రీ చదివింది. అందంగా నాజూగ్గా ఉంటుంది. డబ్బు ఆమె అందాన్ని మరింత చేసింది.

పెళ్ళయి ఆరేళ్ళు దాటింది.

అయితే తియ్యని పానకంలో పుడకలా అతని వైవాహిక జీవితంలో అపశృతులు... పిల్లలు లేక పోవటం. అనితకు పెళ్లయిన ఏడాదినే గర్భం వచ్చింది. కాని నాలుగవ నెల్లో విచ్ఛిన్నం అయ్యింది. అలా వరుసగా ఇప్పటికి నాలుగు సార్లు గర్భం వచ్చి విచ్ఛిన్నం అయ్యింది. విదేశీ వైద్యం అరచేతిలో పెట్టుకొన్న ప్రముఖ వైద్యుడు శివరామ్. లక్ష్మీదేవిని బీరువాలో బంధించుకున్న శ్రీమంతుడు. భార్య పట్ల ఎంతో ప్రేమ అనురాగం ఉంది. కాని ఏమీ చెయ్యలేని నిస్పృహాయుడుగా మిగిలిపోతున్నాడు.

నెల జరిగినప్పట్నుంచి భార్యని కాలుకింద పెట్టనివ్వకుండా చూసుకున్నాడు.

అయినా ఆరునెల్లకంటే ఎక్కువ కాపాడలేకపోతున్నాడు. ఉన్నట్లుండి నొప్పులు రావడం, మృతశిశువు జన్మించటం. లేదా అవయవాలు పూర్తిగా ఏర్పడని పిండం విచ్ఛిన్నం కావడం.

భార్యవిషయంలో పిచ్చివాడు అయిపోతున్నాడు.

ఆమె దుఃఖం చూడలేకపోతున్నాడు.

"అసలు ఎందుకిలా జరుగుతూంది. గతంలో తన చెడుతిరుగుళ్ళు కారణమా?"

వైద్య శాస్త్రం తిరగేశాడు...

కొందరికి గర్భం వచ్చినప్పుడల్లా నిలవకుండా గర్భస్రావం జరుగుతుంది. ఈ పరిస్థితిని "హెబిట్యువల్ అబార్షన్" అంటారు (హెచ్.ఎ) దీనికి కారణం గర్భాశయంలో లోపంగాని, ఇన్ఫెక్షన్‌గాని ఉండటమే. అందుకనే ఆ రకమైన వైద్యపరీక్షలన్నీ చేయించాడు శివరామ్. కాని ఇన్ఫెక్షన్‌గాని, గర్భాశయంలో లోపం గాని అనితకి లేవని వైద్య పరీక్షలు నిరూపించాయి. హెచ్.ఎ.కి. ఇంకొక కారణం కూడాఉంటుంది. కొందరు స్త్రీలలో గర్భాశయంలో టాక్సోప్లాస్మా, మైకోప్లాస్మా, క్షయవ్యాధులు క్రానిక్‌గా ఉంటాయి. లోపలి పొరల్లో ఈ వ్యాధులు ఉన్నా గర్భం నిలవదు.

అనితకి ఆ రకమైన వైద్య పరీక్షలు చేయించాడు.

నెగెటివ్ రిపోర్టు వచ్చినాయి. ఆమె ఆరకంగా కూడా ఆరోగ్యంగానే ఉంది.

అంతమాత్రాన శివరామ్ ఊరుకోలేదు. అతనా డాక్టర్. హిస్టోసాల్పింగో గ్రామ్ ఎక్స్‌రే, అల్ట్రాసౌండ్ స్కానింగ్, హిస్టరోస్కోపి పరీక్షలు చేయించాడు. గర్భాశయ నిర్మాణంలో ఏవన్నా లోపాలు ఉన్నాయోమే తెలుసుకొనేందుకు. అయితే అటువంటి లోపాలు లేవని పరీక్షలు రిజల్ట్స్ చూపాయి. క్యూరటాజ్ ద్వారా గర్భాశయం లోపలిపొరల్లో ఉండే క్రానిక్ ఇన్‌ఫెక్షన్లని గుర్తించవచ్చు. కొందరిలో ప్రొజెస్టిరాన్ హార్మోన్, కొరియానిక్ గొనాడో, ట్రాఫిక్ హార్మోన్ లోపం వల్ల ఆబార్షన్లు కావచ్చు. వీరిలో హార్మోన్లు ఎంత శాతం ఉన్నది పరీక్ష చేస్తే ఆబార్షన్లకి హార్మోన్ల లోపం అయినదీ, కానిది తెలుస్తుంది.

ఒకవేళ—

ప్రొజెస్టిరాన్, కోరియానిక్ గొనాడోట్రాఫిక్‌లో హార్మోన్ల లోపం ఉన్నట్టు తేలితే వాటిని కోర్సుగా ఇంజక్షన్ల రూపంలో ఇస్తే గర్భస్రావం జరగకుండా నిరోధించవచ్చు.

కాని అనితలో ఆరకమైన లోపంలేదా. అయినప్పటికీ స్వల్పంగా ఆ ట్రీట్‌మెంట్ ఇప్పించాడు శివరామ్. థైరాయిడ్ గ్రంధి తగినంత పని చేయక థైరాయిడ్ హార్మోను గ్రంధి తగినంత పని చేయక థైరాయిడ్ హార్మోను లోపం ఉన్న వారిలో కూడా గర్భం నిలవక పోవచ్చు. ఇటువంటి వారిలో థైరాయిడ్ హార్మోన్ ఎస్టిమేషన్ వేసి రెగ్యులర్‌గా ఈ హార్మోన్ బిళ్ళలను ఇస్తే గర్భస్రావం కాకుండా చేయవచ్చు. డా॥ శివరామ్ భార్య విషయంలో ఆ జాగ్రత్తలు తీసుకున్నాడు.

పోషకాహార లోపం ఉన్న కొందరిలో గర్భం వచ్చిన ప్రతీసారి అబార్షన్ అయిపోతుంది. అటువంటి దేమయినా ఉందేమో అని నిత్యం మంచి పోషక ఆహారం తినేలా టైంటేబిల్ వేసి ఇచ్చాడు. పళ్ళరసాలు, ఉడకపెట్టిన గుడ్లు, హార్లిక్స్, ఫ్రూట్‌సలాడ్స్, వెజిటబుల్ సలాడ్, ఆకుకూరల్తో వంటకాలు, అన్ని ఏర్పాటు చేశాడు. దగ్గరుండి శ్రద్ధ తీసుకున్నాడు.

అయినా అబార్షన్ జరుగుతూనే ఉంది అనితకి. ఐదవనెల నిండటమే కష్టం అయిపోతుంది.

సుఖవ్యాధులు ఉంటే కూడా ఇలా 5వ నెల గర్భస్రావం జరిగే అవకాశం ఉంది.

డా॥ శివరామ్‌కి గతం కళ్ళముందు కదిలింది. ఎంతమంది అమ్మాయిల్తో తిరిగి ఏ రోగాలు రానివ్వలేదు డా॥ శివరామ్. తన ఆరోగ్య విషయంలో, భవిష్యత్తు విషయంలో ఎంతో జాగ్రత్త పడ్డాడు. అయినా సూక్ష్మక్రిములు తన దేహం లోంచి భార్యదేహంలోకి ఏమన్నా ప్రవేశించాయేమో అన్న భయంతో భార్యకి వి.డి.ఆర్.ఎల్. రక్తపరీక్ష చేయించాడు. దోషం ఏంలేదని రిపోర్ట్స్ వచ్చాయి. చెయ్యగలిగిందేమీ లేక ఊరుకున్నాడు.

ఆమె రక్తంలో దోషం ఉంటే వారానికి ఒకటి చొప్పున పెని డ్యూర్ ఎస్.ఎ. ఇరవై నాలుగు పెన్సిలిన్ ఇంజక్షన్లు ఇప్పిద్దాం అనుకున్నాడు. అలాచేస్తే తప్పకుండా గర్భం నిలుస్తుంది.

కాని అసలు అతడికి సుఖవ్యాధి అంటిన లక్షణాలు ఏమీ వైద్య పరీక్షలలో కనిపించలేదు.

డా॥ శివరామ్‌కి ఉంటే కదా అతనికి కనిపించటానికి. కారణం అతను గతంలో తిరిగింది వేశ్యలతో కదా.

అబార్షన్ అయ్యే కారణంబట్టి తగిన చికిత్స చేస్తే గర్భస్రావాలని అరికట్టవచ్చు.

కాని అనిత విషయంలో "ఇది" అంటూ ఖచ్చితమైన వైద్య లోపం గాని, హార్మోన్ లోపం గాని వైద్యపరీక్షలలో తేలలేదు.

ఇంకా ఏ వైద్యం అని చేయిస్తాడు?

అందుకు చాలా ఆలోచించి 3 సంవత్సరాల పాటు అమెకి అసలు గర్భం రాకుండా విరామం వచ్చేలా శాస్త్రపరంగా జాగ్రత్తలు తీసుకున్నాడు. ఎందుకంటే చాలామంది అలా విరామం ఇచ్చిన తర్వాత గర్భం నిలబడటం జరుగుతుంది. ఆ వ్యవధి తరువాత అనితకి మళ్ళీ గర్భం వచ్చింది.

ప్రతి చిన్న విషయంలో ఆమె నెలతప్పిన దగ్గర్నుంచి జాగ్రత్తలు తీసుకున్నాడు శివరామ్.

అతని విజ్ఞానం తప్పుకాలేదు. అనితకి తొమ్మిది నెలలు వచ్చాయి.

ఈసారి స్కానింగ్ చేయించలేదు. స్కానింగ్ తప్పని పరిస్థితులలోనే చేయించాలి. ఎందుకంటే స్కానింగ్ వల్ల పిండానికి కొంతం ఉష్ణం



ఇబ్బంది

"నాకు దూరదృష్టి లేదండీ. చాలా ఇబ్బందిగా ఉంది.

"దూరదృష్టి లేకపోతే కంటి డాక్టర్ దగ్గిరకటయ్యా వచ్చేది?!"

ముక్కా గురుమూర్తి
మల్కాజిగిరి.

కీడు జరిగే ప్రమాదం ఉంది. అందుకే ఆ ఆలోచన విరమించుకున్నాడు.

డా॥ శివరామ్‌కి అనిత తమ రక్తాన్ని పంచుకుని పుట్టిన బిడ్డ కావాలి. ఆ బిడ్డ ఆడపిల్ల అయినా మగబిడ్డ అయినా వాళ్ళకి ఒకటే. ఎవరు పుట్టినా బిడ్డ ఆరోగ్యంగా క్షేమంగా కావాలి. తొమ్మిదినెలల పదిహేను రోజులు రాగానే నొప్పులుచేసి అనిత ప్రసవించింది.

అన్నీ సవ్యంగా ఉన్నాయికదా అని అనిత, శివరామ్ ఎంతో ఆశపడ్డారు.

కాని అన్ని అవయవాలు అపసవ్యంగా ఉన్న వికృతరూపంతో ఉన్న రాక్షసి పిల్లలాంటి పిల్ల పుట్టింది శివరామ్‌కు. ఎగ్జిబిషన్స్‌లో అలాంటి పిల్లల ప్రదర్శన చూశారు.

డా॥ శివరామ్‌కి పుట్టిన పిల్ల కూడా ఆ బాపతే. అతనికి దుఃఖం పొంగుకొచ్చింది. భార్య అపస్మారకంగా ఉంది.

బిడ్డని ఊపిరి అందించే బాక్స్‌లోపెట్టి పిల్లల వార్డుకి పంపారు.

ఇన్నాళ్ళకి బిడ్డ పుట్టాలి. బతికి బట్టకట్టాలి అనుకున్నాడు శివరామ్. కాని ఇప్పుడు ఆ బిడ్డ బతుకుతుందంటే భయంగా ఉంది.

అది పిల్లా? కాదు. ఆ పిల్ల బతికినా పెంచటం దుర్లభం. పెరిగినా ఏం ప్రయోజనం. ఒక వికృత జంతువుల్లా. ఆ బిడ్డని చూసి తను తట్టుకోగలడా? అనిత అసలే తట్టుకోలేదు.

అందమైన భార్యాభర్తలకి అందమైన పిల్లలు పుడతారంటారు, కాని తనకి ఇంత వికృతమైన....

నో... నో...

డా. శివరామ్ అసహనంగా తల విదిల్చుకున్నాడు.

ఒకవేళ ఆ బిడ్డ బతికి బట్టకట్టినా ఎవరికి సుఖం? ఎవరికి ఆనందం?

అన్ని అవతారాలున్న పిల్ల ఎక్కడికి వెళ్ళినా అందరూ విచిత్రంగా చూస్తారు. హేళన చేస్తారు. ఒక పెళ్ళిపేరంటం, అచ్చటా, ముచ్చటా ఏం ఉంటుంది! ఒక విచిత్ర ప్రదర్శన వస్తువే అవుతుంది. ఆ పిల్లని చూసిన ప్రతి ఒక్కరూ కాలజ్ఞానం రాసిన బ్రహ్మంగారు చెప్పినట్లు కలియుగాంతం వచ్చేసింది. అందుకే ఇలాంటి వికృత రూపాలు ఉద్భవిస్తున్నాయి అనుకుంటారు. ఆ పెరుగుతున్న పిల్లనిచూసి తల్లిదండ్రులైన తమకి మాత్రం ఏం ఆనందం?

కన్నువంకరో, మూతివంకరో అయితే ప్లాస్టిక్ సర్జరీ ద్వారా సరిచేయవచ్చు.

కాని ఈ పిశాచిపిల్లకి అన్నీ అవరకాలే ఉన్నాయి. భగవంతుడు తనకి ఇలాంటి బిడ్డని ఎందుకిచ్చాడు? ఇప్పుడు తనే ంచెయ్యాలి?

గతంలో తనవల్ల మోసపోయిన ఏ ఆడపిల్ల అయినా తనని శపించిందా? ఆ శాపం తనని ఇలా వెంటాడుతోందా?

డా॥ శివరామ్ భారంగా మునివేళ్ళతో తలనొక్కుకున్నాడు. అనితకి నాలుగయిదు కుట్లుపడ



ఏ.సి.

షాపు ఓనర్‌ని అడిగాడు సుబ్బారావు.

"కొత్తగా మీ షోరూమ్‌లో ఏ.సి. ఎందుకు పెట్టారండీ?"...

"మా షాప్ రేట్లు చూసి కస్టమర్స్‌కి చెమట్లు పట్టకుండా

పి.అవంతి
సికింద్రాబాద్.

తాయని చెప్పింది డా॥ ఉమ. ఫోర్‌సెప్స్ వేసి బిడ్డని తీశారు.

ఇంకో అరగంటలో అనిత ఆపరేషన్ థియేటర్ నుంచి బయటికి వస్తుంది.

ఏ నిర్ణయం తీసుకున్నా ఇప్పుడే తీసుకోవాలి.

"అంత వికృత రూపంతో ఆ బిడ్డ పెరిగి అందరి హేళనలు పడుతూ, ఏడుస్తూ, ఆ పిల్ల బాధ చూసి తను బాధపడుతూ బ్రతికేకంటే ఆ పిశాచిపిల్ల మరణించటం మేలుకదూ?" డా॥ శివరామ్ తనని తను ప్రశ్నించుకున్నాడు.

అంతరాత్మ కసిరింది.

"అంటే? ఏం చెయ్యదల్చుకున్నావ్! ఆ పిల్లని చంపేస్తావా?"

"అ... అవును. అన్ని విధాలా అదే మంచిది. కుక్కమూతి పిందెలు కాసే విషపు మొక్కని ఆదిలోనే తుంచటం మంచిది. మంచి ఫలాలు కాసే చెట్టు లేకున్నా ఫరవాలేదు."

"ఆఁ...?" అంతరాత్మ విస్తుపోయింది.

"నువ్వు ఒక డాక్టరువై ఉండి జీవం పొయ్యాలి గాని తియ్యడం మహాపాపం... కాదా?"

డా॥ శివరామ్ తలూగించాడు.

"నిజమే కాని కొన్ని పరిస్థితులలో...."

"అంటే తీస్తావన్నమాట"

"అ... అవును ప్రపంచం మొత్తం వేలెత్తి వెక్కిరిస్తుంది. రేపు సైన్స్ ఎగ్జిబిట్‌గా అడగొచ్చు కూడా ఎవరన్నా. ఆ బాధకంటే... ఆ బిడ్డకి తండ్రిగా నాకూ.... ఆ బిడ్డ మరణించటమే..."

"ఒక తండ్రివి, డాక్టర్‌వి నువ్వే ఆ మాట అంటున్నావ్ కదూ. సరే కానియ్యి..." అంతరాత్మ నోరుమూసుకుంది.

డా॥ శివరామ్ ఖంగారుగా తలఎత్తి చుట్టుచూశాడు. "ఏమిటి? మాట్లాడవ్?" అంతరాత్మని ఖంగారుగా ప్రశ్నించాడు.

"....." కాని జవాబు లేదా.

"అంటే అంటే నువ్వు నా నిర్ణయాన్ని సమర్థిస్తున్నావా?"

"......" అంతరాత్మ జవాబు చెప్పలేదు.

మౌనం అంగీకారం అంటారు కదూ?" శివరామ్ లేచి చిల్డ్రన్స్ వార్డ్‌లో బిడ్డని పెట్టిన గాజు పెట్టి దగ్గరికి వచ్చాడు. గొట్టంద్వారా గాలి పీల్చుకుంటూ క్షేమంగా బిడ్డ పడుకుని ఉంది.

బొమ్మపొట్ట నొక్కేసినట్టున్న పొట్ట, వంకరగా పెద్ద తొర్రతో మూతి, పొడుచుకు వచ్చిన కనుగుడ్లు, పాయగడ్డల్లా కదులుతున్నాయి. రెప్పల మాటున.... ఉబ్బి ఉన్నాయి. నుదురు లేదు, ముక్కు చెక్కేసినట్లుంది....

మనిషి పిల్లని చెప్తే గాని తెలియదు.

డా॥ శివరామ్ మనసు ఒక్కక్షణం కఠినంగా అయింది. తనబిడ్డ సైన్స్‌షోలో నిలబడేకంటే చచ్చిపోవటం నయం కదూ?

కానీ...

కానీ.... హాయిగా ఊపిరి తీసుకుంటూ ఆరోగ్యంగా ఉన్న బిడ్డను అది రక్తాన్ని పంచుకుపుట్టిన బిడ్డని ఒక డాక్టరై ఉండి తనే.... చంపెయ్యటం... ధర్మమా?

ఆక్సిజన్ సిలిండర్ నాబ్ వేగంగా తిప్పబోయిన డా॥ శివరామ్ చెయ్యి అప్రయత్నంగా వెనక్కి వెళ్ళింది. మళ్ళీ ఒకసారి బిడ్డ ముఖంలోకి చూశాడు. జుగుప్స అనిపించింది.

అప్రయత్నంగా చేతిని నాబ్ తిప్పితే ప్రాణవాయువు ఎక్కువై బిడ్డ ఉక్కిరి బిక్కిరై మరణిస్తుంది. కాని చేచేతులా ఒక తండ్రిగా తనాపని?

నీళ్ళమీద తెడ్డులా ఊగిసలాడుతోంది. డా॥ శివరామ్ మనసు పాపపుణ్యాల బేరీజు వేస్తోంది. వికృత రూపంగా ఉన్న బిడ్డ ముఖం జుగుప్స కలుగుతోంది. గభాల్న చేతిని ఆక్సిజన్ సిలిండర్ నాబ్ మీద వేస్తున్నాడు. కాని మళ్ళీ అంతలోనే వెనక్కి తీసుకుంటున్నాడు. కడుపులో నుంచి ఏమూలో తండ్రి ప్రేమ తపనపడుతోంది. ఆర్తిగా బిడ్డ ముఖంలోకి చూస్తున్నాడు. జుగుప్స కలిగి నాబ్‌మీద చెయ్యి వేస్తున్నాడు. చంపాలా వద్దా?

కర్తవ్యతా మూఢుడిలా ఆ గాజు పెట్టె దగ్గర అసహ్యంగా తచ్చాడుతున్నాడు డా॥ శివరామ్. వైద్యశాస్త్ర పట్టభద్రుడు. ఒక తండ్రి. ఒకనాడు ఆడపిల్లల్ని ఆటబొమ్మలా ఆడుకున్న విలాస పురుషుడు.

★